# ఇదిగో వల... రావా.. చేపా..!?!

వాల్లావఝ్ఝుల సుందరం

అందమైన ఆడది అంగాంగ ప్రదర్శన లిస్తూ మత్తుగా పాటలు పాడినా చలించకుండా జపం చేసుకోడానికి రావు ఋషి కాదు. 'టులెట్' బోర్డు పెట్టి మీదపడి ముద్దులు పెట్టినా తొణక్కుండా 'మా వూరి దారి ఏది ?' అని అనడానికి అతగాడు ప్రవరాఖ్యుడు కాదు.

డిగ్రీ పట్టా గుమాస్తా వుద్యోగం వెంట వెంటనే రావడంతో చాలా గర్వించేడు రావు అంతకు వెయ్యిరెట్లు వుప్పొంగిపోయేరు అతగాడి తలిదండ్రులు. వుత్తర క్షణం కుమార రత్నాన్ని మార్కెట్టులో పెట్టేరు,

"నాన్నా ! జీవితంలో నేను నీనా తప్ప మరెవ్వర్నీ పెళ్ళి చేసుకోను. కాదని మీపంతం నెగ్గించుకొంటే నా శవం చేత మూడు ముళ్లూ వేయించండి" అని బుసలు కొడ్తూ చెప్పడానికి త్యాగం గురించి కాసిని కొటేషన్లు చెప్పడానికి రావు సీరియస్‌గా ఎవర్నీ ప్రేమించలేదు.

నిజానికి రావు చాలామందిని ప్రేమించేడు. కానీ ధైర్యంగా వాళ్ళందరికీ కనీసం ఉత్తరం ద్వారానైనా తన కోరికను చెప్పలేకపోయేడు. అందుకే అందర్నీ వదిలేసుకొన్నాడు. అందమైన ప్రతి ఆడపిల్లను తన భార్యగా స్వీకరించాలన్న చిన్న తలంపు వుంది. నిత్యం చూసే అంతమందిలో ఎవర్నని పెళ్ళి చేసుకోవాలి ;

"ఇదిగో ఈ అమ్మాయిని" అని పాతిక వేలకు బేరం కుదుర్చుకొని ఓ అమ్మాయిని చూపెట్టేడు వాళ్ళ నాన్న. చిన్న చిర్నవ్వుతో తండ్రి మాటకు విలువనిచ్చేడు రావు.

రావుకి చాలా వైభవంగా పెళ్ళయింది.

వచ్చిన బహుమతుల్ని నచ్చిన పెళ్ళాన్ని చూసుకొని కరెంట్ షాక్ తగిలినట్లు మెలికలు తిరిగిపోయేడు.

"ఇదే....ఇదే....స్వర్గం.... నువ్వే నా" అంటూ వెన్నెట్లో పెళ్ళాం కౌగిలి చేరదామనుకొనేసరికి 'ఇది ఆషాఢం' అన్నారు పెద్దలు. శోభనం గదిలో తిన్న తినుబండారాలు ఇంకా అరక్కముందే ఇంత ఘోరం జరగటంతో బోల్డంత వొళ్ళు మండింది రావుకి.

తన అంతరంగ మధనం కాగితాల మీద కవితలుగా నింపి పోస్టు చేసినా భార్యామణి తిరుగు టపాలో అతని తాపం కాగితాల మీదే చల్లార్చింది కాని దొంగసాకు చెప్పి రైలెక్కలేదు.

ఆఫీసు వున్నన్ని రోజులూ ఏదో రకంగా కాలం గడిపేసినా ఇంటికి రాగానే ఏం తోచేది కాదు. గడిపిన మధుర స్మృతులు మెదడ్ని తినేస్తుంటే ఏడుపొచ్చేది. రోడ్డుమీద కొత్త జంటలు నవ్వులు విన్పించినపుడు 'నేనేం పాపం చేసేనని నాకీ శిక్ష !' అని దేవుడ్ని కసిదీరా మనసులో పలుమార్లు తిట్టుకొన్నాడు

కానీ అతగాడి గుండె కోతను ఎవ్వరూ అర్థం చేసుకోలేదు.

* * *

ఆదివారం అశ్వమేధయాగానికి, చతుర్ముఖ పారాయణానికి ప్రశస్తమైన రోజు. మందు దాసులకు శోభనం పగలు చేసుకొన్నట్లుంటుంది. సినిమా పిచ్చోళ్ళకి పండుగ దినం. ఓటీలకు కక్కుర్తిపడే వాళ్ళకు పర్వదినం.

రావుకి మాత్రం సంతాపదినం.

తలిదండ్రులిద్దరూ బంధువెవడో బాల్చీ తన్నేడని పలకరింపుకి పోవడంతో పది గంటలకే హోటల్లో భోజనం ముగించుకొని ఏం తోచక గోళ్ళు కొరుక్కుంటూ సిగరెట్లు తగలేస్తున్న రావుకి కిటికీ దగ్గరకు రాగానే గుండెపోటు వచ్చింది. అందుక్కారణం....

రోడ్డుమీద రిక్షాదిగి సిగ్గు బరువులో అడుగు లేసుకుంటూ పుట్టింటినుంచి భార్యామణి రాలేదు. సినిమా వాల్‌పోస్టర్లో వున్న అర్థనగ్న సుందరి వున్న ఆచ్ఛాదన పీకేసుకుని గోడ మీద నుంచి దూకి రాలేదు. ఆఫీసరుగారు లేడీ స్టెనోతో సరసాలాడుతూ కన్పించలేదు. అయినా అతగాడు శిలలా కిటికీ దగ్గర బిగుసుకుపోయేడు. అతగాడు అలా ఆశ్చర్యపోతుంటే పంటిమధ్య గోరు ముక్క గొంతులోకి జారుకొంది. చేతిలో సిగరెట్టు ముద్దుగా వేలును కాల్చింది.

మయసభలో కాలు పెట్టిన దుర్యోధనుడిలా తన ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని ప్రకటించడానికి అన్ని సమాసాలు-రావు రావుకి. అతని జత కళ్ళు చలనరహితం అయిపోయి దృష్టిఒక్క డిగ్రీ కూడా పక్కలకి జరక్కుండా కేంద్రీకృతమైన ఆ చోట—

ఎదురుగా కొత్తగా కడ్తున్న ఇంటి ఇటుకల గుట్టల చాటున నెత్తిమీద కుదురు దించి వొళ్ళు విరుచుకొంటున్న ఆమెకు పాతికేళ్ళు మలాగ్గా వుండొచ్చు. ఆమె తొడుక్కున్న ఎర్రరంగు పాత జాకెట్టుకు చిరుగులు పడి చాలా కాలమైంది. పచ్చరంగు చీర వెలిసిపోయి ఎంత కాలమైందో ఆమెకే తెలీదు. చెమట పట్టిన నల్లశరీరం ఎండకి మిలమిలా మెరుస్తోంది. ఆమె గుండె ఎత్తులు ట్రాఫిక్ కంట్రోలర్స్. అందమైన కళ్ళు అలసటగా వున్నాయి. దేనికోసమో కలయచూస్తున్న ఆమె దారితప్పిన గంధర్వ కాంతలా ఆర్టు ఫిలింలోని గ్లామర్ హీరోయిన్లా, ఫ్యాన్సీ డ్రస్సు వేసుకొన్న జమిందారుగారి అమ్మాయిలా వుంది.

అంత అందమైన వాళ్ళు అలా ఇటుకలు మొయ్యడానికి ఇది సినిమా కాదు ఇటుకలు

**ఆమె యధాలాపంగా రావుకేసి చూసింది ఇద్దరి చూపులమధ్య ఓ సైకిల్ దూసుకుపోయింది ఆ క్షణంలో తనమనసును ఆమె ముందుంచేడు కళ్ళద్వారా !! ఆమెకు కళ్ళతో మాట్లాడేభాష బాగావచ్చు కాబోసు వెళ్తూ నాలుగైదు సార్లు వెనక్కి తిరిగి చూసింది.**



మోసే అమ్మాయి అంత అందంగా వుండ కూడదు అని ఎక్కడా రాసిపెట్టలేదు. కానీ రావు మాత్రం అలా అనుకోకుండా వుండ లేకపోయాడు.

రావుకి వుదయిస్తున్న కోరికలా ఎండ తీవ్రంగా వుంది.

వేడి నిట్టూర్పులా వెచ్చటిగాలి.

బుట్ట తీసుకొని కదిలింది ఆమె.

రావు గుండె మళ్ళీ కొట్టుకోవడం ఆరంభించింది.

నెత్తిమీద బరువుకి చిన్నగా వయ్యారంగా కదులుతున్న నడుము. తడిసిన జాకెట్టు వంటికి అతుక్కుపోయి.... సింగార్ బొమ్మలా....

రావు కళ్ళు రెపరెపమన్నాయి. గుండె డబ్ డబ్ అంది. మెదడు రంగుకలల ప్రొడక్షన్ స్టార్టు చెయ్యబోతోంది. శరీరం కిటికీ దగ్గరుంది. మనసు ఆమె కౌగిట్లో ఇసక దిబ్బల మీదకు చేరింది.

ఆ క్షణంలో ఆషాఢం గురించి గుర్తుకు రాలేదు. పుట్టింటిలో భార్య గుర్తుకి రాలేదు. రాత్రి తాగలేక మిగుల్చుకొన్న మందు గుర్తుకు రాలేదు. అసలేం గుర్తుకి రాలేదు.

"ఆమె అందం స్వంతం చేసుకోవాలి? ఎలా?" అన్న విషయం మాత్రం గుర్తొచ్చింది. అప్రయత్నంగా మరో సిగరెట్టు వెలిగించేడు

ఇల్లంతా బావురుమంటూ కన్పించింది. మడత మంచం మల్లెలపాన్పులా కన్పించింది. అద్దం చాటునున్న లక్ష్మీదేవి చేతుల్లోంచి రాలుతున్న కాసులు కన్పించేయి. పంకీకి తగిలించిన చొక్కాలో నోట్లు జ్ఞాపకం వచ్చేయి. తను పంటరిసన్న నిజం మరోసారి గుర్తొచ్చింది. ఆమెకు డబ్బు చాలా అవసరం అన్న సత్యం గుర్తుకొచ్చింది

ఇష్టమైన ఆడదాన్ని మాయం చేసి తెచ్చుకొనేందుకు తను మాయల ఫకీరు కాదన్న విషయం అతనికి తెలుసు కనీసం గారడీ అయినా నేర్చుకోలేదేం? అని అరపెకను దుఃఖించేడు పరకాయప్రవేశం చూపించిన సినిమాలు గబాగబా గుర్తుకొచ్చేయి.

ఇరవై గజాల దూరంలో ఆమె అందం. ఆకలి దహించేస్తున్నా.... ఎండ కసిగా కాల్చేస్తున్నా ఆమె ఇటికలు మోస్తూనే వుంది. చెమటకి తడిసిన ఆమె శరీరం అందంగా మెరుస్తూనే వుంది.

రావు తన వునికిని గుర్తు చెయ్యడం కోసం గట్టిగా దగ్గేడు.

రావు కిటికీ దగ్గరనుంచి దగుతూ కదిలి గుమ్మం దగ్గరికొచ్చేడు. ఎవరేనా చూస్తే బాగోదని కాబోసు కుర్చీ లాక్కుని పేపరు అడ్డు పెట్టుకొని ఆమె వొంపు సొంపులకేసి దీక్షగా చూస్తున్నాడు క్షణాలు గడుస్తున్న కొద్దీ పిచ్చెత్తి పోతోంది రావుకి. స్థితి గతులు తేడా ఇప్పుడతని స్మృతి నుంచి పారిపోయింది

....ఖాళీ బుట్ట తీసుకొని ఆమె మళ్ళీ వచ్చింది.

నుదిటి మీద చేరిన స్వేద బిందువుల్ని కొంగుతో తుడుచుకుంటోంది. బుట్ట అందుకోవడం కోసం వంగింది- పిగిలిన జాకెట్టులోని అందాలు రావుకళ్ళని పొడిచేయి. శరీరం వేడెక్కింది. రావు కోరిక పురివిప్పింది. పేపరు తొలగించేడు పూర్తిగా.... సరిగా అప్పుడే....

ఆమె యధాలాపంగా రావుకేసి చూసింది.

ఇద్దరి చూపులమధ్య ఓ సైకిల్ దూసుకుపోయింది. ఆక్షణంలో తన మనసును ఆమె ముందుంచేడు కళ్ళద్వారా! ఆమెకు కళ్ళతో మాట్లాడే భాష బాగా వచ్చు కాబోసు వెళ్తా నాలుగైదు సార్లు వెనక్కి తిరిగి చూసింది.

'సక్సెస్'! అని తెలుగు సినిమా సైంటిస్టులా గట్టిగా అరిచి గెడ్డం పీక్కుందామనుకొన్నాడు. గెడ్డం లేదన్న నిజం గుర్తుకు రాగానే ఆవేశం చల్లార్చుకొన్నాడు వెంటనే!

తలగోక్కుంటూ చెయ్యి వూపేడు. కళ్ళల్లో దుమ్ము పడ్డట్టు కన్నుగీటేడు. రాతియుగపు మానవుడిలా చాలా సౌంజ్ఞలు చేసేడు-కాళ్ళనిండా ఆనెలున్నట్టు అటూఇటూ తిరుగుతూ రకరకాల ఏంగిల్సులో నిల్చున్నాడు.



## ఎన్ని సార్లు?

వల్లెటూళ్ళో ఓ చిత్రం తాలూకు అవుట్ డోర్ షూటింగ్ జరుగుతోంది పుల్లయ్య షూటింగ్ చూస్తున్నాడు.

అప్పటికి ఒకే సన్నివేశాన్ని దర్శకుడు దయానందం అనుకున్న ఎఫెక్ట్ రాకపోవడంతో పదోసారి తీస్తున్నాడు

"అన్నిసార్లు తీస్తున్నారేటి బాబయ్యా?" అడిగాడు పుల్లయ్య దయానందాన్ని.

"దేశంలో ఎన్ని థియేటర్లున్నాయో తెల్సా నీకు?" ఎదురు ప్రశ్న వేశాడు దయానందం

-కిషన్ (హైద్రాబాద్)

అతగాడికి తెలీకుండా క్షణాలు పరుగు తీసేయి.

ఎండ పేట్రేగి పోతోంది.

రావుపాలిట అది వెన్నెల్లా వుంది.

ఆమెకు ఆకల్లా వుంది.

ఆమె నగ్నంగా వుంటే ఎలా వుంటుందో వూహల్లో చిత్రాలు గీస్తున్నాడు. తన చిన్న కోరికను ఎలా విన్నవించుకోవాలి? లాంటి చాలా అనుమానాలు దాడిచేసేయి.

ఆమెకన్నా సుందరాంగుల్ని ఎందర్నో చూసేడు వాళ్ళందరి పొందుకావాలని కలలు కన్నాడు, కానీ ఏవీ తీరలేదు. ఆమె ఆర్థికస్థితి గతుల్ని తల్చుకోగనే తన కోరిక తీరుతుందన్న నమ్మకం కల్గింది. తన కోరికకి ఖరీదు కూడా ఫిక్సు చేసేసుకొన్నాడు.

గంట రెండయింది. అందులో డౌటు లేదంది రిస్టువాచీ.

పనిచేస్తున్న అందరూ బుట్టలు పారేసి మొహాలు కడుక్కొని చెట్లకింద చేరుతున్నారు. మూటల్లో ముంతల్ని ముందు పెట్టుకొని ఆవురావురుమని తినడం ప్రారంభించేరు.

రావుకళ్ళు ఆమెకోసం ఆత్రంగా వెదికేయి.

ఓ చెటుకింద ఆమెవంటరిగా కూర్చుంది. తోటిపనివాళ్ళు ఎవ్వరూ లేరు ఒక్కడు తప్ప! ఉదయం నుంచి ఎండుపుల్లలా పడున్న అతగాడితో కల్సి తింటోంది.

రావుకి కంటికి విప్పంటుకొన్నట్లనిపించింది.


(Regd. by Govt. of A.P.)

## విజయ అగ్రికల్చర్ ట్రయినింగ్ కాలేజ్

ఆర్ట్సు కాలేజి రైల్వే సేషన్ దగ్గరలో వారాసిగూడ, సికింద్రాబాదు–500361.

Training for Fieldman, Sub-Assistant, Garden Supervisor Junior Clerk and Junior Accountant


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ వారిచే recognise చేయబడిన Agriculture Technical Course Banking / Accountancy Courses Complete చేసిన వారు నెలకు రు 650/– జీతముపై. రాష్ట్ర వ్యవసాయ శాఖలోను Zilla Parishad లోను, Sugar Factories లోను, Panchayat Samithi లోను, Agriculture Banks లోను, ఇతర Private and Public Sector లలోను పైనతెల్పిన ఉద్యోగములను పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి

| Sl. No. | Name of the course | Qualification | | Stipend |
|---|---|---|---|---|
| 1. | Agriculture | 7th pass or 8th SSC/Inter/Degree failed or passed | SC/ST | Rs. 150/- |
| | | | BC/EBC | Rs. 130/- |
| | | | Others | Rs. 100/- |
| 2. | Banking | SSC/Inter/ Degree | SC/ST | Rs. 100/- |
| | | | BC/EBC | Rs. 75/- |
| | | | Others | Rs. 50/- |
| 3. | Accountancy | SSC/Inter/ Degree | SC/ST | Rs. 100/- |
| | | | BC/EBC | Rs. 75/- |
| | | | Others | Rs. 50/- |

ఇతరవివరముల కు, దరఖాస్తు ఫారము కొరకు రు. 2—00 M.O. ద్వారాగాని. స్వయముగాగాని చెల్లించి 10 రోజులలోపుగా పొందవలెను.

Note: M.O. కూపన్‌పై ఏ Training. కొరకో వివరముగా వ్రాయవలెను.

PRINCIPAL



## ప్రాస

ప్రాస అంటే ఇష్టం ప్రసాదుకి. ఓరోజు ఓ అమ్మాయి వెంటపడ్డాడు ప్రసాదు

"అది నడకా.... కాదు. జాబిలి తునక. అవి కళ్ళా.... కాదు తియ్యని ద్రాక్షపళ్ళు.." ఇలా వేధించడం మొదలు పెట్టాడు

ఆ అమ్మాయి ఓ చోట తక్కున ఆగిపోయింది "ఆత్రపడితే మాత్ర మింగించి, పాత్ర ఇప్పించి యాత్ర పంపగలను.... జాగర్త" అంది కోపంగా.

—పి. శ్రీనివాస్ (చిలకలూరిపేట)

ఆమె పక్కనున్న అతగాడు 'గ' రేఫొటోలా అసహ్యంగా వున్నాడు. ఆమెకు భర్తలా లేడు. కొడుకులా కన్పించలేదు. విజానికి మానవాకారంలా అన్పించలేదు దేశదరిద్రానికి ఐ.ఎస్ ఐ మార్కులా వున్నాడు

ఆమె అలా అన్నం తినిపించడం రావుకి నచ్చలేదు అం॰ అందమైన ఆడదానిచేత అన్నం తినిపించుకోడానికి కూడా అర్హతలుండాల ఏ విధంగా చూసుకొన్నా అతగాడు తన కన్నా 'క్వాలిఫయిడ్' కాదనిపించింది రావుకి.

రావు మస్తిష్కంలో ఆలోచన్ల సుడిగుండాలు.

ఆమె మధ్య మధ్యలో రావు అవస్థని గమనిస్తోంది రావు కంప్యూటర్లా సౌంజ్ఞలు ప్రసారం చేస్తున్నాడు

క్షణాలు దారుణంగా కదిలిపోతున్నాయి.

ఆమె తినడం కార్యక్రమం పూర్తిచేసింది.

తడిచెయ్యిని కొంగుకి తుడుచుకొని చెట్టు దగ్గరనుంచి కదిలింది నెమ్మదిగా! ఆ వస్తున్నది తన దగ్గరకే అని అనుకోగానే క్రాపు సవరించుకొని కుర్చీలోంచి మరో కుర్చీలోకి మారేడు.

ఆమె వచ్చేస్తోంది.... వచ్చేస్తోంది!!

రావు ఆనందానికి అవధిలేదు. కోరికకు కళ్ళెం లేదు. తను అనుభవించబోయే స్వర్గం తలుపుకోగానే గాల్లో తేలుతున్నట్లనిపించింది.

"బాబూ!"—అందంగా వినిపించింది పిలుపు.

ఆమె కళ్ళల్లోకి చూసేడు—వెచ్చటి నవ్వు పెదాలమీద దొర్లింది—చూపుల్లో ఆహ్వాన పత్రికను అందచేసేడు.

అక్కడే నుల్చుండి పోయేవేం? ఫర్వాలేదు లోపలికి రా" అప్రయత్నంగా అన్నాడు రావు

"నోరెండుకు పోతుంది, తాగనీకి కుసిన్ని నీల్లుగావాల!" సిగ్గుపడ్తూ అడగలేదు.

ఎదుటి మనషుల చూపుల్ని అర్ధం చేసుకోవడం ఆడవాళ్ళకే చెల్లు. దానికి లాంగ్వేజ్ ప్రాబ్లమ్ లేదు ఏ దేశంలోనైనా ఆ చూపులకు అర్ధం ఒక్కటే!!

"ఎండలో నుల్చున్నావేం? ఫర్వాలేదు లోపటికి రా!" మరోసారి ధైర్యంగా అన్నాడు

సంశయంగా తలొంచుకొంది

కుర్చీలోంచి పరుగున వెళ్ళి ఆమెను కౌగలించుకొందామనుకొన్నాడు. కానీ అంతపని చెయ్యలేదు.

"నీ పేరేంటి?"

"లచ్చి" ఆ సిగ్గులో అందం లేదు.

"పేరు బాగుంది.... లోపలికి రా.... ఫర్వాలేదు" అన్న రావు కేసి మరోసారి చూసింది చిరుభయం వేసింది రావుకి. గాభరాని దాచుకొన్నాడు. కళ్ళతో పిల్చేడు నోరు పడిపోగా.

లోపలికి వచ్చింది లక్ష్మి.

రావు శరీరానికి వెయ్యి రెక్కలొచ్చేయి.

"ఆ చెట్టుకింద వాడెవడూ?" షోగ్గా సిగరెట్టు వెలిగిస్తూ అడిగేడు. మాటలు ఎలా కదపాలో తెలీక.

"మా మొగోల్లు"— రూమును పరిశీలిస్తూ అంది.

"నీ మొగుడా!!" ఆశ్చర్యపోయాడు బోల్డంత.

"ఏం!! కాకూడదేటి?!" అని ఆమె అన్లేదు.... లా చూసింది.

ఆమెకు నీళ్ళిస్తే వెళ్ళిపోతుంది. అది ఖాయం. మరి తనదాహం తీరేదెలా? నోటితో తప్ప విస్పంశయంగా తన చిన్న కోరికను అన్ని రకాలుగా చెప్పేడు. ఒకవేళ ఆమెకు అర్థం కాకపోయుంటే?.



**సినీ తారలు**

శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు 6 రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభనబాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫొటోల సెట్టు 6 రూ. తెలుగు, హిందీ తారల అడ్రసులు (ఫోను నంబర్లతో సహ) గల పుస్తకం 2 రూ. ఎం.ఓ. చేయండి!

**వై. కె. మూర్తి**

దాసరివారివీధి, విజయవాడ-2

**సభ్యులుగా చేరండి**

ది ఆంధ్రప్రదేశ్ డెయిలీ న్యూస్ పేపర్స్ & మాగజైన్స్ ఏజంట్స్ అసోసియేషన్ R. No. 181/80. 1-240. కొత్తపేట, మంగళగిరి - 522503. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా అసోసియేషన్ యేర్పడి. పందలాది సభ్యులుగల పై అసోసియేషన్‌లో చేరదలచినవారు రు. 25.00 M.O. గాని, డ్రాఫ్టుగాని. సెక్రటరీ పేర పై అడ్రసుకు పంపగోరుచున్నాము.

**డా॥ పి. వి. కె. రావ్, B.A.**

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు.

వివాహము చాలుదా వేయునవసరములేదు



హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలన. ములకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.

**రావూస్ క్లినిక్,**

టి. బి. రోడ్, తెనాలి,

ఫోన్ : 700-1010.


ఇద్దరి మధ్యా మౌనం.

గుండెలో అగ్నిపర్వతాలు భళ్ళుమన్నాయి. రక్తం పోటెక్కి అలిసిపోయింది. తెలీని భయం ఆవరించింది

ఓ ఆడదానికోసం రాజ్యాలు కూలిపోయాయి-యుద్ధాలు జరిగాయి—ఎంత చిత్రం సృష్టి....! నిజంగా దేవుడు పరమ దుర్మార్గుడు....మాయగాడు.

"నీల్లి పెత్తారేటి బాపూ ?"

ఇహంలోకి వచ్చేడు రావు. దృష్టిమాత్రం మరల్చలేదు.

"అడిగేదేటో అడగొచ్చుగాదా !! నోరు మెదపకుండానే వొల్లప్పగించడానికి నువ్వు నా మొగుడువేటి!!"—అన్నభావం ఆమెచూపుల్లో ఎస్టాబ్లిష్ చేసింది.

"నీళ్ళిస్తాలే...! నీ మొగుడేం చేస్తున్నాడు....?"—అడిగిందేమిటో అతగాడికే సరిగా తెలీదు.

"కూలి పన్జేసేవోడు. అల్లదేటో జబ్బుకమ్మేసి మున్నపాడే పోనాడు"

"రోజూ కూలెంతిస్తారేం ?"

"ఐదు రూపాయలు బాపూ....నీల్లు..."

"అంతే ?!! పాపం మరి ఎలా గడుస్తుంది?"—సానుభూతి చూపించేడు.

"ఏటిసేతాం బాపూ....నీల్లు...."

సిగరెట్టు పారేసే నెపంతో గుమ్మందగ్గరకొచ్చేడు. చాకచక్యంగా ఓ తలుపు మూసేడు. చిర్నవ్వు చిందించేడు. తలొంచుకొంది లక్ష్మి

రావు రోడ్డువైపు చూసేడు. తన ఇంటివైపు ఎవ్వరూ చూడటంలేదని నిర్ధారణ చేసుకొన్నాడు అలస్యానికి అర్థం లేదనిపించింది. కాల్తో చిన్నగా రెండోతలుపు లాగేడు. తలుపు సందులోంచి చెట్టుకేసి చూసేడు. చెటు నీడలో



**కారణం ?**

డాక్టర్ దయానందం ప్రయివేటు ప్రాక్టీసులో గొప్పగా గడించాడు. వెంటనే ఓ ప్రయివేటు మెడికల్ కాలేజీ స్థాపించాలని అనుకున్నాడు

"కారణం ఏమిటి ?" అడిగాడు మిత్రుడు దైవాధీనం.

"అక్కో ఏంలేదు. నా హాస్పిటల్ శవాల్ని పూరికే పోనివ్వడం దేనికని...." చెప్పాడు దయానందం

—కె శ్రీనివాస్ (రాజమండ్రి)

లక్ష్మి మొగుడు నిద్రలోకి జారుకొన్నట్లున్నాడు. తలుపు పూర్తిగా వేసేడు....గడియ పెట్టేడు.

శరీరంలో వొణుకు ప్రారంభమైంది గుండె గొంతులోకి వచ్చింది. మెల్లగా లక్ష్మిదగ్గరకొచ్చేడు. చెమటలు పట్టేయి....కళ్ళు ఎర్రగా మారేయి-శ్వాసలు ఎగిరిపడ్డాయి- తెలీనిధైర్యం పుపొంగింది. గబుక్కున చెయ్యి పట్టుకొన్నాడు....గొంతులో తడారిపోయింది.

"ఓర్పుంజకొడక....నన్నొగ్గు"—అని అరవలేదు లక్ష్మి.

తబ్బిబ్బయిపోయేడు. భయం పటాపంచలైంది. వెచ్చగా తియ్యటికోరిక కమ్మేసింది.

"ఎంత కావాలి:"—చెవిలో గొణిగేడు.

సమాధానం చెప్పలేదు లక్ష్మి. గదిని మరోసారి కలయజూసింది. ఆమె దృష్టి హేంగరుకి తగిలించిన చొక్కామీద ఆగిపోయింది.

రావుకి మతి చెడింది....!!

కొంపదీసి ఏ వందో ఇమ్మంటే!! ఛీ....ఛీ దీని ఖరీదు వందా ?!! శుద్ధ దండగ....అంత డబ్బుపారేస్తే ఇంకా అందమైనవాళ్లు దొరుకుతారు. తనివ్వనంటే అందర్నీ పిలిచి గొడవ చెస్తే ? పరువుకన్నా వంద ముఖ్యంకాదు

భయం, అనుమానం నరాల్ని కదిపింది.

"ఎంతకావాలో చెప్పవేం?"—భయంగానే అడిగేడు రావు.

రావుకేసి చూసింది లక్ష్మి. రావుకి గాభరా పెరిగింది. ఆమె నడుంచుట్టూ అల్లుకుపోయిన అతని చేతులు విడివడినాయి. ఆమెనుంచి దూరం అయ్యేడు.


**Bhagyavathi**

**MIXER CUM GRINDER**

- POWERFUL MOTOR @ 450 WATTS & CAN BE OPERATED FOR 45 CONTINUOUS MINUTES
- BLADE UNIT FIRMLY FIXED
- STAINLESS STEEL JAR PROVIDED
- EXTRA STRONG ALUMINIUM BODY TO AVOID NOISE
- AVAILABLE IN ATTRACTIVE COLOURS



SOLE DISTRIBUTORS FOR A. P.

**GOPAL ENGINEERING AGENCIES**

4-3-278, OLD BHOIGUDA, SECUNDERABAD-3.

PH. P. P. 821670



**ఎక్కడనుంచి?**

లైఫ్ బోట్‌లోనే ఆ చిత్రం అంతా జరుగుతుంది దానికి సంగీత దర్శకుడు కూర్చిన నేపథ్య సంగీతాన్ని చిత్ర దర్శకుడు డేవిడ్ తీసేశాడు.

"సముద్రంలో కొన్ని మైళ్ళ దూరంలో లైఫ్ బోట్‌లో జరిగేకథకి సంగీతం అనవసరం. ఆల్‌ఫ్రెడ్ హిచ్ కాక్ వాదనేసరిగా" అంది అతని ఆడ సెక్రెటరీ.

"అయితే వెళ్ళి హిచ్ కాక్‌ని అడుగు. కెమెరా ఎక్కడ్నుంచి వస్తుందో సంగీతం ఎక్కడ్నుంచి వస్తుందో ఆయనకి చెప్తాను" అన్నాడు డేవిడ్.

—కిషన్ (హైద్రాబాద్)

ఆమె లోపలికి రావడం ఎవరేనా చూస్తుంటే?!! తన పరువు, మర్యాద, హోదా?!! అన్నిటికీమించి భార్యకు తెలిస్తే?! ఆఫీసులో అందరికీ తెలిసిపోతే? దానికేం సంఘంలో పరువు ప్రతిష్టలు లేవు...! రోడ్డున పడ్డానికికూడా వెనుకంజ వెయ్యదు.... పోనీ పీక్కొచ్చి పంపేస్తే....?!

తన మొగతనానికి పరీక్ష.... పెంచుకొన్న కోరిక చంపుకునేదెలా?!!

అది అరిచి గొడవచేస్తే అందరూ వస్తారు తిడతారు సరదాగా కొడతారు. ఛీ.... ఛీ.... ఓ ఆడదాన్ని అందులోనూ అలగాదాన్ని అనుభవించడానికి ఇన్ని కష్టాలా? అయినా ఇలాంటి బజారుదానికోసం కక్కుర్తిపడటం తనదే తప్పు.... వాళ్ళదేంపోయింది. డబ్బుకోసం ఎంతపనైనా చేస్తారు. సిగ్గు శరంలేదు.

ఒకవేళ డబ్బుతీసుకొని అల్లరిచేస్తే?

ఎగిరిపడ్తున్న ఆమె గుండె ఎత్తులు చూస్తుంటే శరీరం దూదిపింజలా తేలిపోతోంది ఆమె ఇవ్వని సమాధానం భయానికి శక్తినిస్తోంది. ఇప్పుడేం చెయ్యాలి?

లక్ష్మి చిన్నగా టేబుల్ దగ్గరకు వెళ్ళింది బల్లకింద పేర్చున్న చెప్పుల్లో తెగిపోయిన పాతచెప్పుల్ని చేతిలోకి తీసుకొంది.

కాపీకొడ్తూ దొరికిపోయిన కుర్రాడిలా వణికిపోయేడు రావు నెత్తిమీద పిడుగుపడ్డట్టు అదిరిపడ్డాడు అంటే?! ఆ పాత చెప్పుల్తోకొడ్తుందా?

లక్ష్మి రావుకేసి చూసింది

తన అనుమానాలు నిజం కాబోతున్నాయి. ఈ పరిస్థితినుంచి తప్పించుకోవడం ఎలా? తన పరువు పోకూడదు. దేవుడిని అర్జంటుగా ప్రార్థించాడు. అప్పటిదాకావున్న కోర్కె చప్పున చల్లారింది.

గబుక్కునవెళ్ళి తలుపు తెరిచేడు.

పోనీ ముందే తను కేకలుపెట్టి జనాన్ని పిలిచి తనింట్లో దొంగతనంకోసం వచ్చిందని చెప్తే?!

లక్ష్మి టేబుల్‌దగ్గరనుంచి కదిలింది—చేతిలో పాత చెప్పులు....

ఇక లాభంలేదు.... పరువు పోతోంది....

ఒక్కసారి తలిదండ్రులు–అత్తమామలు–భార్య.... ఆఫీసరు–పక్కింటివాళ్లు.... పోలీసులు వెకిలిగా నవ్వే రోడ్డుమీద జనం గిర్రున కళ్ళముందు తిరుగుతూ ఆగలేదు.

రావు గట్టిగా అరుద్దామనుకొన్నాడు.... అప్రయత్నంగా పెద్ద కేకపెట్టేడు. పెళ్ళాం చావబాత్తే రోడ్డుమీద పడేవాడిలా అరుపుతోపాటు గుమ్మం బయటకొచ్చేడు....

లక్ష్మి అంతకన్నా భయంగా బయటకొచ్చింది. చెప్పుల్ని అక్కడే పడేసింది. అర్థంకాని అయోమయ పరిస్థితి.... రావు అలా ఉన్మాదిలా ఎందుకు అరిచేడో తెలీలేదు.

"బాబూ! నా మావకు కాల్లుగాలి సచ్చిపోతున్నాడు. ఆడిబాద సూడ్నేక పోతున్నాను.... ఆ చెప్పులిప్పించండి. నాకు సొమ్ముక్కర్నేదు. అల్లా పాతచెప్పులిప్పించి నన్నేలాగ వాడు కొన్నా పర్నేదు"—అని దీనంగా అడగబోయింది లక్ష్మి.

"నీళ్ళకోసంవచ్చి డబ్బు కాజేస్తావా? ముందు వెళ్ళిపో.... చంపేస్తా.... అలగాబుద్ధి పోనిచ్చేవు కాదు.... వెళ్ళుముందు"—పిచ్చివాడిలా అరుస్తూనే వున్నాడు రావు.

లక్ష్మి అక్కడనుంచి కదిలింది.... వెళ్తూ మరోసారి చెప్పులకేసి చూసింది....

రావు వుగ్ర నరసింహమూర్తిలా వూగిపోతున్నాడు.

కళ్ళు నిప్పులవర్షం కురిపించింది.

అతగాడి భయంమీద మంచువర్షం కురిసింది. గుండెదడ ఆగిపోయింది. తన్నెవ్వరూ చూడలేదనుకోగానే రక్తం వేగంగా పరిగెత్తడం మానేసింది.

ఇప్పుడు రావుకి ఎండ ఎండలానే కన్పించింది.

ఆమెకు ఆకల్లా వుంది....


**నూతన యవ్వనం పొందండి**



సెక్స్ వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతి గాంచిన సెక్స్ వైద్యులు. జీవితసుఖము లేనివారు. నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా, యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి. అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందిన వారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు. మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘరోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్స్ బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు....

**కవిరాజ్. డా॥ సి. హనుమంతరావు LIMS**

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు
పగలు 3 నుండి 7 వరకు

సలహాఫీజు రు. 8 లు. మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్ ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్ ఊటి, డాబాగార్డెన్స్ ఫోన్: 62493
ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే